క్లుప్తంగా

నిరుపేదల వైద్యానికి ప్రభుత్వం చేయూత



ఎల్‌వోసీ అందిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాలరూరల్: నిరుపేదల వైద్యానికి ప్రభుత్వం చేయూతనందిస్తోందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామానికి చెందిన అశోక్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయన వైద్య ఖర్చుల కోసం రూ.2.50 లక్షల ఎల్‌వోసీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల వైద్యానికి ప్రభుత్వం సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి ఆర్థికసాయం అందించడంతో పాటు, ఆరోగ్యశ్రీ ద్వారా కూడా పలు జబ్బులకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జలేందర్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



అవగాహన కల్పిస్తున్న గంగాభవాని

జగిత్యాలరూరల్: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సంఘం అధ్యక్షురాలు గంగభవాని అన్నారు. శుక్రవారం జగిత్యాల అర్బన్ మండలం ధరూర్‌లో మదర్ థెరిస్సా వీవో సమావేశంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని, విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళలు అబల కాదు సబల అని నిరూపించేందుకు పురుషులతో దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు హింసకు గురైనప్పుడు 181, 1098 మహిళ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది, మహిళ సాధికారత బృందం, మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బాజమ్మ కుంటకు మరమ్మతు చేయించాలి



కుంటను పరిశీలిస్తున్న ఎస్సారెస్పీ ఏఈ

మల్లాపూర్: మండల కేంద్రం శివారులో దుబ్బగట్టు ప్రాంతంలోని బాజమ్మ కుంట గతేడాది భారీ వర్షాలకి తెగి ఆయకట్టు పంటలకు నీరందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వెంటనే మరమ్మతులు చేయించాలని వీడీసీ చైర్మన్ సంగ గంగరాజం అన్నారు. శుక్రవారం బాజమ్మ కుంటను ఎస్సారెస్పీ ఏఈ రాకేశ్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు. బాజమ్మ కుంటకి గండి పడటంతో ఆయకట్టు కింద వందల ఎకరాల భూమికి నీరు అందడం లేదని,ఇప్పటికైనా అధికారులు స్పందించి కుంట మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించేందుకు కృషి



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న జిల్లా టీఎన్జీవోలు

జగిత్యాల: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడంలో టీఎన్జీవో సహకారం ఎప్పుడూ ఉంటుందని జిల్లా అధ్యక్షుడు శశిధర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హుస్సేన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, జగిత్యాల జిల్లా శాఖ తరుపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని సంఘం ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, నాయకులు రవీందర్, మధుకర్ పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబును పీసీసీ అధ్యక్షుడిగా నియమించాలి

మెట్‌పల్లి: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మంత్రి శ్రీధర్‌బాబును నియమించాలని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ విభాగం జిల్లా అధ్యక్షుడు అందె మారుతి శుక్రవారం కోరారు. అంకితభావంతో సేవలందిస్తున్న ఆయనను పీసీసీ అధ్యక్షుడిగా నియమిస్తే రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతమవుతోందని పేర్కొన్నారు.

సన్నరకాల సాగుకు ప్రోత్సాహం

- జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్

సారంగాపూర్: సన్నరకాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, సాగులో రైతులు దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఎంపీపీ కోల జమున అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత, జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్నరకాలు సాగుచేయాలని పేర్కొంటుందని, ఇప్పటి వరకు వేటిని సాగుచేయాలన్న విషయంపై స్పష్టత లేదని, ఆయన అడిగిన ప్రశ్నకు వ్యవసాయాధికారి తిరుపతినాయక్ సమాదానం ఇస్తూ సన్నరకాలకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తుందని, ఇప్పటి వరకు దీనిపై విధివిధానాలు ఖరారు కాలేదని ఏవో తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు కేటాయించిన నిధులు అర్పపల్లిలో ఏవిధంగా ఖర్చు చేస్తున్నారని సభ్యుడు సురేందర్ ప్రశ్నించగా దీనిపై ఎంఈవో భీమయ్య సమాధానం ఇచ్చారు. సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందేలా చూడాలని, దీనికి అదనంగా మరో డాక్టర్‌ను నియమించాలని సభ్యులు కోరారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యులు పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజల్లో ఉండి ప్రజసేవకు కృషి చేయాలన్నారు. మండలంలో పార్టీలకతీతంగా సభ్యులు మండలాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిల్లాపరిషత్ చైర్మన్ పదవీకాలం ముగిస్తున్న ఎంపీటీసీ సభ్యులను, ఎంపీపీ కోల జమున, జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లచ్చాలు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు లావణ్య రాథోడ్, మాలెపు విమల, జోగినిపల్లి సుధాకర్‌రావు, మానాల ప్రసన్నమాల పాల్గొన్నారు.

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులు

మెట్‌పల్లిరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సాయిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మెట్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. స్థానిక చివరి సమావేశం మూడు గంటల పాటు సాగింది. ఈ సమావేశంలో మెట్‌పల్లి సహకార సంఘం చైర్మన్, పలువురు ఎంపీటీసీలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు.అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై ప్రధానంగా చర్చ జరగ్గా, ప్రోటోకాల్, ఇతర సమస్యలు చర్చకు వచ్చాయి.

సభ దృష్టికి పలు సమస్యలు

సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై చర్చ జరిగింది. మెట్‌పల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, మెట్‌పల్లి సహకార సంఘం చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి ఆరోపించారు. కేంద్రాల పనితీరు సరిగ్గా లేదని,సరుకులు పక్కదారి పడుతున్నాయని, అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీడీపీవో స్థానికంగా ఉండకుండా కరీంనగర్‌లో ఉంటున్నట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానన్నారు. అలాగే సబ్ కమిటీ వేస్తామని, అక్రమాలు చోటుచేసుకున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఐసీడీఎస్ అధికారులను హెచ్చరించారు. ఇదే విషయంలో జోక్యం చేసుకున్న పెద్దాపూర్ ఎంపీటీసీ శంకరయ్య టీచర్లు,ఆయాల ఖాళీలను ఏళ్లుగా భర్తీ చేయడంలేదని, త్వరగా భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వెల్లులలో ఎస్సారెస్పీ డీ–32 కాల్వను కొందరు కబ్జా చేస్తున్నారని ఎంపీపీ సాయిరెడ్డి ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వేంపేటలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట సరిగ్గా నిర్వహించలేదని, నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థుల సంఖ్య ఎలా పెంచాలని ఎంపీటీసీ చంద్రశేఖర్‌అధికారులను ప్రశ్నించారు.

వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న ఎమ్మెల్యే..

తమను కనీసం ఎంపీటీసీలుగా గుర్తించడంలేదని గ్రామంలో జరిగే కార్యక్రమాలకు సమాచారం ఇవ్వడం లేదని మేడిపల్లి ఎంపీటీసీ నగేశ్ సభ దృష్టికి తీసుకువెళ్లారు.మాజీ ఎమ్మెల్యే సైతం గ్రామానికి వచ్చిన సమయంలో తనకు సమాచారం ఇవ్వలేదని,ప్రోటోకాల్ పాటించడంలేదన్నారు. దీంతో నగేశ్ వ్యాఖ్యల పట్ల అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సంజయ్ ప్రోటోకాల్ అధికారుల విషయమని,సంస్కారం లేకుండా మాట్లాడవద్దని అని నగేశ్‌కు సూచించారు. దీంతో 'సంస్కారం'అనే వ్యాఖ్యలపై ఆవేదన చెందిన నగేశ్ ఖండిస్తున్నానని పదేపదే చెప్పడంతో ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, జెడ్పీటీసీ రాధ, ఎంపీటీసీలు,అధికారులు పాల్గొన్నారు.

అధిక లోడు ఉన్న చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు



మాట్లాడుతున్న తిరుమల్‌రావు

జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లాలో అధిక లోడు ఉన్న చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని వరంగల్ ఐపీసీ చీఫ్ ఇంజనీర్ తిరుమల్‌రావు అన్నారు. జగిత్యాల డివిజన్ విద్యుత్ అధికారులతో శుక్రవారం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ సబ్‌స్టేషన్లు పాడైన పరికరాలను వెంటనే మార్చాలని సూచించారు. 33 కేవీ 11 కేవీలైన్ల నిర్వహణను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. కరెంట్ ట్రిపింగ్‌ల సమయాన్ని వీలైనంత తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సత్యనారాయణ, ఎస్ఏవో తిరుపతయ్య, డీఈలు గంగారాం, రాజిరెడ్డి, తిరుపతి, రవీందర్, ఏడీఈ నగేశ్‌కుమార్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌కు విద్యార్థిని ఎంపిక

మల్లాపూర్: మండలంలోని రాఘవపేట ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కుంచపు అక్షయ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు హెచ్‌ఎం కేతిరి దామోదర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగాగా అక్షితను హెచ్‌ఎం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కుంచపు లక్ష్మి తదితరులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజా వెంకట రమణారావు, జగదీశ్వర్ ,పురుషోత్తం, వెంకటరమణ, మధుబాబు, ఉదయ్ కుమార్, శ్రీనివాస్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

నోట్ పుస్తకాలు పంపిణీ

గొల్లపల్లి: మండలంలోని భీంరాజ్‌పల్లిలో బొమ్మెన కుమార్ (బీబీకే) ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఎంఈవో జమునదేవి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొమ్మెన కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో సమావేశం



కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల రూరల్: కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషాతో సమావేశయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్ట వలసిన అభివృద్ధి పనులపై చర్చించారు. పెండింగ్ పనులు, నిధుల విడుదలపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చించారు.

ఇందిరానగర్ కాలనీలో నగర సంకీర్తన

రాయికల్: పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ జాగరణ సమితి కార్యకర్త తిరుకోవెల సురేందర్ మాట్లాడుతూ హిందువులంతా ఐకమత్యంగా ఉంటూ హిందు ధర్మాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు రాము, రాజేశ్, మల్లారెడ్డి, నారాయణ, జ్యోత్స్న, రిషి పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

పెగడపల్లి:గ్రామాల్లో మిషన్ భగీరథ అందిస్తున్న నీటి సరఫరాలో ఎదురువుతన్న అంతరాయాన్ని నివారించేందుకే ప్రతి ఇంటిని సందర్శించి కులాయిల వివరాలను సర్వే చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్ అన్నారు. పెగడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ సర్వేను శుక్రవారం వారు వేర్వేరుగా పరిశీలించారు. సర్వే అధికారులకు పూర్తి సమాచారం ఇవ్వాలని ఇంటి యజమానులను కోరారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం సబ్‌స్టేషన్ పరిధిలోని అంతర్గాం, అంబారిపేట, ఒడ్డెరకాలనీ, తాటిపల్లి గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీధర్ తెలిపారు.

కోరుట్లరూరల్: మండలంలోని అయిలాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని అయిలాపూర్, తిమ్మయపల్లె, కిషన్‌రావుపల్లె, యూసుఫ్‌నగర్ గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో రూరల్ ఏఈ భూక్య శ్రీనివాస్ తెలిపారు.

మెట్‌పల్లి: పట్టణంలోని కళానగర్, రాంనగర్, సుల్తాన్‌పురా, ఆదర్శనగర్, దీన్‌దయాళ్‌నగర్, టీచర్స్ కాలనీ, బాలకృష్ణనగర్, దుబ్బవాడ, రేగుంట, వెంకట్రావ్‌పేట ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ రవి తెలిపారు.

మల్యాల: మండలంలోని రామన్న సెక్షన్ పరిధిలోని రాంపూర్, పోతారం సబ్‌స్టేషన్‌లో శనివారం రాంపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని రాంపూర్, ఒడ్డెర కాలనీ, ఒబులాపూర్, పోతారం సబ్‌స్టేషన్ పరిధిలోని పోతారం, రాజారం గ్రామాల్లో, తాటిపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ వి.శ్రీనివాస్ తెలిపారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్ సబ్‌స్టేషన్లలో శనివారం మరమ్మతులు చేపడుతున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సతీశ్ శుక్రవారం తెలిపారు.

గెస్ట్ పీజీటీ, టీజీటీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మల్లాపూర్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గెస్ట్ పీజీటీ, టీజీటీ పోస్టుల భర్తీకి అర్హులైన నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎండీ. అలీమోద్దీన్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులకు జీవశాస్త్రం బోధించేందుకు పీజీటీ(బొటనీ) పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన (హావర్లీ బేస్డ్) పనిచేయుటకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 18 లోగా దరఖాస్తు చేయాలని, వివరాలకు 9849618625 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

మోడల్ స్కూల్‌లో అధ్యాపకుల భర్తీకి ..

వెల్గటూర్ : వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి లోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కట్ల శ్రీనివాస్ తెలిపారు. 6 నుంచి 8వ తరగతి వరకు సాంఘికశాస్త్రం బోధించుటకు బీఈడీ సోషల్ మెథడాలజీ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు ఈ నెల 20వ తేదీ లోపల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, 20న డెమో ఉంటుందని పేర్కొన్నారు.

వర్షపునీటితో ఇబ్బందులు..

సారంగాపూర్: మండలంలోని నాగునూర్ ఎస్సీ కాలనీలో వర్షపు నీరు చేరి ఇబ్బందులు పడుతున్నామని కాలనీకి చెందిన పలువురు శుక్రవారం జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కాలనీ నుంచి వర్షపు నీరు దిగువ ప్రాంతానికి వెళ్లి మురికి కాల్వలకు ఆనుకుని కల్వర్టు నిర్మించారని, ఈ కల్వర్టు ద్వారా మురికి నీరు బయటకు వెళ్లిపోవాల్సి ఉండగా, కల్వర్టు పైపులకు అడ్డంగా మట్టి పోయడంతో నీరు ఇళ్ల మధ్యనే నిలిచిపోతుందని పేర్కొన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించారు.

సారంగాపూర్‌లో భారీ వర్షం

సారంగాపూర్: మండలంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భారీ వర్షం కురిసింది. దీంతో సారంగాపూర్ మండలంలోని సారంగాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోగా, లక్ష్మీదేవిపల్లి, రేచపల్లి సబ్‌స్టేషన్ల విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

అంగన్‌వాడీల్లో ఆటపాటలతో విద్య



చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న సీడీపీవో

జగిత్యాలరూరల్: అంగన్‌వాడీల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అందించనున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో వీరలక్ష్మి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బడిబాటలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. 3 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జె.లావణ్య, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

జగిత్యాలరూరల్: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్తగా నమోదైన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో 7 నెలల నుంచి మూడేళ్ల పిల్లలకు బాలామృతం , కోడిగుడ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేయిసున్నామన్నారు. పుట్టిన నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు బరువు, ఎత్తు చూసి వారి పోషణ స్థితిని గురించి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయశ్రీ, హెచ్‌ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్లు కవిత, రాజు, రమ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుకు గా సరస్వతీ విగ్రహానికి పూజలు చేసి చిన్నారుల చేత అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల తల్లులు అక్షరాభ్యాసం చేయించి అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రతిభతో పాటు అంగన్‌వాడీ టీచర్లు హెచ్‌ఎం రమేశ్, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ధర్మపురి: మండలంలోని దొంతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. బడిబాటలో భాగంగా పాఠశాలలో ఒకటో తరగతిలో ప్రవేశించే విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పట్లూరి రాజేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదానం చేయాలి

జగిత్యాల: రక్తదానం చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మెయో హాస్పిటల్‌లో శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఎంతో గొప్పదని, అందరూ రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో తాటిపాముల సురేశ్‌కుమార్, రఘునందన్, నర్సయ్య పాల్గొన్నారు.

రక్తదాన సంధానకర్తలకు సన్మానం

కోరుట్ల: పట్టణానికి చెందిన కటుకం గణేశ్‌ను, మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఎనగందుల ఉదయ్‌ను రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాలలో ఘనంగా సన్మానించారు. అత్యవసర సమయాల్లో పలువురితో రక్తదానం చేయిస్తున్న గణేశ్, ఉదయ్‌లను సన్మానించి సర్టిఫికెట్ అందజేశారు.ఉదయ్ 500 మందితో గ్రూప్ ఏర్పాటు చేసి అత్యవసర సమయంలో రోగులకు రక్తదానం చేయిస్తూ అనుసనుసంధాన కర్తగా కృషి చేస్తున్నాడు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్,ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సమియొద్దీన్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీ మంచాల కృష్ణ,సూర్యం, ఏవీఎల్ఎస్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మల్లాపూర్: మండలంలోని పెద్దవాగు, గోదావరి నది తీర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం సాతరం గ్రామ శివారులో శుక్రవారం వేకువజామున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులతో దాడులు నిర్వహించి మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు. అదేవిధంగా మొగిలిపేట గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం మరో ఇసుక ట్రాక్టర్ ని కూడా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు.

మెట్‌పల్లి: కోరుట్ల మండలంలోని సంగెం వాగు నుంచి ఆర్మూర్‌కు ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టణంలో శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. అనంతరం దానిని స్టేషన్‌కు తరలించి టిప్పర్ యాజమాని నవీన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

మట్టి తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత

మల్యాల: అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను పోలీసులకు పట్టుకుని, డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. మండలంలోని బల్వంతాపూర్ శివారు నుంచి టిప్పరు నల్లమట్టిని తరలిస్తుండగా, మరో టిప్పరు కొండగట్టు నుంచి మొరం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మెట్‌పల్లిరూరల్: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు.మెట్‌పల్లి నుంచి మోర్తాడ్‌కు శుక్రవారం ఓ వాహనంలో 9 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించి వెల్లుల వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.18 వేలు ఉంటుందని, వాహన యాజమాని అఫ్సర్‌అలీ,డ్రైవర్ జమాల్ పైన కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి అటవీ ప్రాంతం నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు వాగులో ఏర్పడ్డ చెత్తను తొలగించే పనులను నీటిపారుదల శాఖ డీఈ శత్రునాయక్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. అటవీ ప్రాంతం నుంచి గండికుంట వరకు ఉన్న వాగులో దాదాపు కి.మీ పొడవునా చెట్లు, చెదారం పేరుకుపోవడంతో ఇళ్లలో నీరు చేరడంతో ఇటీవల గ్రామస్తులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో అధికారులు వాగులో చెత్తను తొలగించే పనులు చేపట్టారు.

సాయికుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి

రాయికల్: సాయికుమార్ కుటుంబానికి న్యాయం చేసేంత వరకు ఉద్యమిస్తామని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ దూడ తిరుపతి అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన కండ్లపల్లి సాయికుమార్ ఇటీవల పొరండ్ల గ్రామ శివారులో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి సాయికుమార్ కుటుంబాన్ని ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ జీవన్, రంజిత్, రాము, ప్రణయ్, రాకేశ్ పాల్గొన్నారు.

చెట్లను తొలగించిన ఎస్సై

రాయికల్: మండలంలోని కుమ్మరిపల్లి, అయోధ్య గ్రామ శివారులో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం వరకు ఈదురుగాలులతో కూడిన వర్షం కురియడంతో చెట్లన్నీ రోడ్లపై పడిపోయాయి. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై అజయ్ జేసీబీ సహకారంతో పడిపోయిన చెట్లను తొలగించి వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు.

అధికారుల తనిఖీ

జగిత్యాల: బక్రీద్ పండగ సందర్భంగా వెటర్నరీ శాఖ అధికారులు గోవధ జరగకుండా తనిఖీలు చేపట్టారు. డాక్టర్ మదన్‌మోహన్ ఆధ్వర్యంలో 1980 యాక్ట్‌ను అనుసరించి జగిత్యాలలో తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

హోంశాఖ సహాయమంత్రి 'బండి'కి శుభాకాంక్షల వెల్లువ



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

జగిత్యాల/కోరుట్ల/మేడిపల్లి/కథలాపూర్/ కొండగట్టు: కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని ఢిల్లీలోని తన నివాసంలో జగిత్యాల కోరుట్ల, మేడిపల్లి,కొడిమ్యాల మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్, వినోద్‌రెడ్డి, కోరుట్ల బీజేపీ కౌన్సిలర్ పెండెం గణేష్, నాయకులు మెన్నేని తిరుమల్‌రావు, ఎస్.ఎన్.రెడ్డి, అన్నాడి జలపతిరెడ్డి, మామిడి దర్మారెడ్డి, కొప్పెరా లింగారెడ్డి, క్యాతం ధశరథరెడ్డి, కారండ్ల మధుకర్, కొడిమ్యాల మండలానికి చెందిన డబ్బు గౌతమ్ రెడ్డి తదితరులు వేర్వేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.